ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది. 17-03-2025 సమయం 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎస్సీ హేతుబద్ధీకరణ, బీసీల రిజర్వేషన్ బిల్లు సహా పలు కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.
2. రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలను , కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క ప్రకటించారు.
3. మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసే రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు ప్రక్రియ ఈరోజు ప్రారంభమవుతుంది.
4. వేసవి ఇంకా ప్రారంభం కాక ముందే రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**కీలక బిల్లులు:**

శాసన సభలో కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తెలంగాణ SC హేతుబద్ధీకరణ బిల్లు 2025, తెలంగాణ వెనుకబడిన తరగతులకు విద్యా సంస్థల్లో సీట్లు , ఉద్యోగాల్లో నియమకాలు, పదవుల్లో రిజర్వేషన్ బిల్లు 2025, తెలంగాణ ధార్మిక హిందూ, మత సంస్థల ధర్మాదాయాల సవరణ బిల్లు 2025 ను ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టింది. SC హేతుబద్ధీకరణ బిల్లును ముఖ్యమంత్రి తరఫున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ , BC బిల్లును BC సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశ పెట్టారు. స్థానిక సంస్థల్లో , విద్యా ఉపాధి

కల్పనలో  బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఈ బిల్లు ప్రతిపాదించింది. ధార్మిక హిందూ, మత సంస్థల ధర్మాదాయాల సవరణ బిల్లును దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శాసన సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను శాసనసభ ఈరోజే చర్చకు చేపట్టింది.      కాగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సవరణ బిల్లును ముఖ్యమంత్రి తరఫున ఆరోగ్య మంత్రి దామోదర రాజ  నరసింహ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బిల్లు ఉద్దేశ్యాలను వివరిస్తూ , తెలంగాణ వైతాళికుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు.

---MSL

**సీతక్క- విద్యార్థుల బకాయిలు:**

రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క  ప్రకటించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ , అంగన్వాడి నుంచి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయి వరకు విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్న మంత్రి డైట్ చార్జీలు , కాస్మోటిక్ చార్జీలను పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వం 2022 నుంచి కొన్ని పథకాలను నిలిపివేయటంతో రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడిందన్నారు. మరో ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ , Dr అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కింద గత ప్రభుత్వం చెల్లించని 167 కోట్ల రూపాయిల బకాయిలను చెల్లించినట్లు వెల్లడించారు.

(Soundbyte-Sitakka)

----------MSL

ముఖ్యమంత్రి

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పేరు మారుస్తూ ప్రవేశపెట్టిన బిల్లుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వివిధ

విశ్వవిద్యాలయాలకు పేరు మార్చామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ , కాళోజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు లాంటి తదితర ప్రముఖుల పేర్లను విశ్వ విద్యాలయాలకు పెట్టామని ఆ దిశలోనే తెలుగు యూనివర్సిటీ పేరును మారుస్తున్నామని తెలిపారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని , వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలని అన్నారు.

సౌండ్ బైట్: ముఖ్యమంత్రి

**పర్యాటకం:**

అపారమైన ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని పర్యాటక రంగంలో రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులతో పాటూ ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తద్వారా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు లబ్ది చేకూర్చనున్నట్లు మంత్రి తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు అధికార , ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ , రాష్ట్రంలో ఎకో టూరిజం , అటవీ పర్యాటకం , ఆధ్యాత్మిక పర్యాటకాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందించిదని చెప్పారు. ఈ రంగంలో ఉపాధి కల్పనా అవకాశాలు అపారంగా ఉన్నప్పటికీ , గత ప్రభుత్వం ఈ అంశంలో విఫలం అయిందని విమర్శించారు.

(Soundbyte-జూపల్లి కృష్ణారావు)

-----------MSL

**రాజీవ్ యువ వికాసం**

మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం 3 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసే రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు ప్రక్రియ

ఈ రోజు ప్రారంభమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రక్రియను అధికారికంగా ప్రారంభిస్తారు. అభ్యర్థులు ఏప్రిల్ 5 వరకు OBMMS ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రుణాలపై 60 నుండి 80 శాతం సబ్సిడీ ఇస్తారు. సుమారు 5 లక్షల మందికి 6,000 కోట్ల రూపాయల విలువైన రుణాలు అందజేస్తారు.

డెస్క్

ఉత్తమ్ కుమార్

దేశంలో ఎవరూ చేయని విధంగా బీసీల సామాజిక స్థితిగతుల సర్వేని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. 2026 లో వచ్చే జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ కోటాను పెంచేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ , బీసీ కులగణన చేపట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నిన్న సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ఉత్తంకుమార్ రెడ్డి , భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి , నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, తదితరులు పాల్గొన్నారు.

Suryapet/PTC

బీఆర్ఎస్ నిరసన

రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శాసనమండలి ఆవరణలో బీఆర్ఎస్ సభ్యులు ఈ రోజు నిరసన చేపట్టారు. మిర్చి పంటకు 25 వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కోరారు. ఈ సీజనల్లో మిర్చి పంట సాగు నాలుగు లక్షల ఎకరాల నుంచి 1.6లక్షల ఎకరాలకు తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు.

డెస్క్

**వాతావరణం**

వేసవి ఇంకా ప్రాంరభం కాక ముందే రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాగల రెండు రోజుల్లో 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలంలో 41.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో 41.5 డిగ్రీలు , కోనరావు పేటలో 41.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగత్రలు నమోదయ్యాయి. నిజామాబాద్ నగరంలో 40.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది.   ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నిర్మల్ జిల్లా వైద్యాధికారి రాజేందర్ ఆకాశవాణితో మాట్లాడారు

<u>**బైట్**</u>

మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల

**వార్డెస్ పోస్టులు**

రాష్ట్రంలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడిచే వసతి గృహాల్లో సంక్షేమ వసతి గృహాల అధికారుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను TGPSC ఈరోజు విడుదల చేస్తుంది. గతేడాది జూన్‌లో నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం 581 మంది అర్హులను ఈ ఉద్యోగాలకు ఎంపిక చేసింది.

డెస్క్

**అమెరికాలో ప్రమాదం**

అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. భారత కాలమానం ప్రకారం ఈ తెల్లవారుజామున మూడు గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో

టేకులపల్లి గ్రామానికి చెందిన సునీత , ప్రగతి రెడ్డి, ఆమె ఆరేళ్ల కుమారుడు హార్వీన్ ఘటన స్థలంలోనే ప్రాణాలు విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పిటిసి, రంగారెడ్డి జిల్లా

**ఇందిరా మహిళా శక్తి బజార్**

హైదరాబాద్ శిల్పారామం వద్ద ఉన్న ఇందిరా మహిళా శక్తి బజార్లో ఈరోజు నుంచి 29 వరకు ఉగాది, రంజాన్ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలను మహిళా , శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు ప్రారంభిస్తారు. దీనిలో భాగంగా మహిళా స్వయం సహాయక బృందాలు, మహిళా వ్యాపారుల ఉత్పత్తుల ప్రదర్శన , అమ్మకాలు చేపడతారు. ప్రతి రోజు ఉదయం పదకొండున్నర గంటల నుంచి రాత్రి తొమ్మిదిన్నర వరకు మహిళా శక్తి బజార్ ను సందర్శించవచ్చు.

డెస్క్

**వేములవాడ**

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో ఈరోజు పార్వతీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. శివ కళ్యాణోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. కల్యాణోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**నిలువు రాళ్లు**

నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమాల్ శివారులో నిలువురాళ్లు రాష్ట్రానికే తలమానికమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిలువు రాళ్లు ఉన్న ప్రాంతాన్ని నిన్న సాయంత్రం మంత్రి జూపల్లి సందర్శించారు. 11 నెలల్లో ఈ ప్రాంతానికి యునెస్కో గుర్తింపు వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిలువురాళ్ల సంరక్షణ , ఇతర మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

పీటీసీ, MAHABUBNAGAR